క్లుప్తంగా

అవార్డుగ్రహీతకు అభినందన



అశోక్‌యాదవ్‌ను అభినందిస్తున్న కలెక్టర్

పాతమంచిర్యాల: జిల్లాకు చెందిన సామాజిక సేవా కార్యకర్త కొమ్ము అశోక్ యాదవ్‌కు తమిళనాడు ఏసియన్ రీసెర్చ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందుకున్నాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అవార్డు గ్రహీత అశోక్ యాదవ్‌ను కలెక్టర్ బదావత్ సంతోష్ శుక్రవారం అభినందించారు. బుల్‌బుల్ సితార వాయిద్యాకారులు గురువయ్య, గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మందమర్రి మండల అధ్యక్షుడు సందన వేణి మల్లేశ్ యాదవ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లు బిగింపు



ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

దండేపల్లి: మండలంలోని గుడిరేవులో వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరాకు సంబంధించిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. దీంతో రైతులు పడుతున్న ఇబ్బందులపై 'ట్రాన్స్‌ఫార్మర్ల కష్టాలు' శీర్షికన శుక్రవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ ఏఈ రాయనర్సు స్పందించారు. సిబ్బందితో ట్రాన్స్‌ఫార్మర్లను బిగించి వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

నాణ్యమైన విద్యనందించాలి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో ప్రభాకర్

కాసిపేట: ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఎంఈవో వాసాల ప్రభాకర్ సూచించారు. మండలంలోని గోండుగూడ, సండ్రల్‌పహడ్ ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులతోపాటు మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని తెలిపారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అబ్దుల్ లతీఫ్, పాఠశాలల హెచ్‌ఎంలు సోనేరావు, శహనాజ్‌బేగం, సీసీవో రాంబాబు తదితరులు ఉన్నారు.

పారిశుధ్య పనులు మెరుగుపర్చాలి

తాండూర్: గ్రామాల్లో పారిశుధ్యం పనులు మెరుగుపర్చాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రాజీవ్‌నగర్‌లో శుక్రవారం పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం డంపింగ్ యార్డు, శ్మశానవాటిక, నర్సరీని పరిశీలించారు. సర్పంచ్ క్రిస్టఫర్, కార్యదర్శి కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: గ్రామాల్లోని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఉపాధి హామీ, పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీవో ప్రసాద్, ఏపీవో వెంకటరమణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

'విశ్వరూప సభ'ను విజయవంతం చేయండి

చెన్నూర్: ఎస్సీ వర్గీకరణతోనే దళితులకు మేలు చేకూరుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్ అన్నారు. ఈనెల 8న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే విశ్వరూప సభను విజయంతం చేయాలని కోరుతూ స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు వ్యవస్థాపకుడు మందకృష్ణ హాజరవుతారని తెలిపారు. విద్యార్థులు, యువకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

కుటుంబ వ్యవస్థపై అవగాహన

బెల్లంపల్లి: బెల్లంపల్లి బ్రహ్మకుమారీస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6,7 తేదీల్లో మహిళలకు కుటుంబ పాలన అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి బ్రహ్మకుమారి సేవా సంస్థ నిర్వాహకులు బి.కె.పద్మ , కైవల్య ఓ ప్రకటనలో తెలిపారు. 6న బెల్లంపల్లి సివిల్ కోర్టు ఎదురుగా ఉన్న బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో, 7న కాల్‌టెక్స్‌లోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నాళ్లీ కష్టాలు..!

- వాగులపై వంతెనలు లేవు
- వర్షాకాలంలో ఇబ్బందులు
- రాకపోకలకు అంతరాయం
- అవస్థలు పడుతున్న ప్రజలు



అందుగులపేటలో ఐదేళ్ల క్రితం వర్షానికి కొట్టుకుపోయిన వంతెన

మందమర్రిరూరల్: మండలంలోని గ్రామాల్లో వాగులపై వంతెనలు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. వర్షాలు కురిస్తే వాగులు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నాయి. ఏళ్లుగా ప్రజలు అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అందుగులపేటలో 8 ఏళ్ల క్రితం సోలార్ ప్లాంట్ వారి సహకారంతో రాళ్లవాగుపై వంతెన నిర్మించారు. నాసిరకం పనులు చేపట్టడంతో కురిసిన వర్షాలు, వరదకు రెండేళ్లకే కూలింది. ఇప్పటివరకు ఆ వంతెనను ఎవరూ పట్టించుకోలేదు. మండల కేంద్రం నుంచి 3 కి.మీ దూరంలో ఉన్న శంకర్‌పల్లికి వెళ్లాలంటే పాలవాగు దాటాల్సి ఉంటుంది. వర్షాకాలంలో రాకపోకలు సాగించడం కష్టంగా మారుతుంది.

వాగు దాటాలంటే ఇబ్బందే..

అందుగులపేట గ్రామ పరీవాహకంగా పారే రాళ్ల వాగు అవతల వందలాది ఎకరాలు పంటభూములతోపాటు రెన్యూ, గ్రీన్‌కో సోలార్ ప్లాంట్‌లు ఉన్నాయి. సోలార్ ప్లాంట్‌లోకి విధులకు వెళ్లేవారు, గ్రామస్తులు, కూలీలు పొలాల్లోకి వెళ్లాలన్నా రాళ్ల వాగు దాటాల్సిందే. ఉదయం వాగుదాటి వెళ్లిన సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడినట్‌లతై వారి ఇబ్బంది అంతాఇంతా కాదు. కొన్ని సందర్భాల్లో వాగు దాటే సమయంలో వరద ఉధృతికి పలువురు కొట్టుకుపోయిన ఘటనలున్నాయి. అలాగే శంకర్‌పల్లి పాలవాగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఆ గ్రామంలో ఏదైనా



శంకర్‌పల్లి వద్ద వాగులో కొట్టుకుపోతున్న బైక్‌ను బయటకు తీస్తున్న గ్రామస్తులు

ప్రమాదం జరిగినా, ప్రసవానికైనా కనీసం అంబులెన్స్ రాలేని పరిస్థితి. ఇటీవల కురిసిన వర్షాలకు సారంగపల్లి వెళ్లే గ్రామస్తుడు శంకర్‌పల్లి గుండా వెళ్దామనుకుని బైక్‌పై వాగులో దిగగా ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడంతో కొంతదూరం కొట్టుకుపోగా గ్రామస్తులు కాపాడారు. ఇప్పటికైనా పాలకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోని వంతెనలు నిర్మించాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వంతెన నిర్మించాలి

నాసిరకంగా చేపట్టడంతో అందుగులపేటలో వంతెన కూలింది. వాగు అవతల ఉన్న పంటపొలాలు, సోలార్ ప్లాంట్స్‌కు వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంది. కూలీ పనిచేసుకునే వారు వాగుదాటి వెళ్లకుంటే ఉపాధి ఉండదు. నూతన వంతెన నిర్మించి గ్రామస్తుల ఇబ్బందులు తొలగించాలి. – కడారి జీవన్‌కుమార్, అందుగులపేట గ్రామస్తుడు

తహసీల్దార్ల బాధ్యతల స్వీకరణ



భీమారం తహసీల్దార్ విశ్వంభర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సిబ్బంది



లక్సెట్టిపేట తహసీల్దార్ రాఘవేంద్రకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిబ్బంది

జిల్లాలో నూతన తహసీల్దార్లు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. దండేపల్లికి ఏ.సంధ్యారాణి, లక్సెట్టిపేటకు రాఘవేంద్ర రావు, బెల్లంపల్లికి బి.సుధాకర్, హాజీపూర్‌కు పి.సతీశ్‌కుమార్, మందమర్రికి కె.చంద్రశేఖర్, నస్పూర్‌కి ఇర్ఫాన్‌ఖాన్ పఠాన్, భీమారానికి బత్తుల విశ్వంభర్, జైపూర్‌కు కె.రమేశ్, జన్నారానికి వనజారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చేరిన తహసీల్దార్లకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



వనజారెడ్డి



చంద్రశేఖర్



ఇర్ఫాన్‌ఖాన్ పఠాన్



రమేశ్



సుధాకర్



సంధ్యారాణి



సతీశ్‌కుమార్

చేనేత దినోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

రామకృష్ణాపూర్: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 7న పద్మశాలీ ఆధ్వర్యంలో పట్టణంలో చేపట్టనున్న ర్యాలీని జయప్రదం చేయాలని పట్టణ అధ్యక్షుడు సత్యం, కార్యదర్శి తిరుపతి కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ర్యాలీలో పద్మశాలీలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'డబుల్' ఇళ్లు ఇవ్వాలని బీజేపీ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

లక్సెట్టిపేట: అర్హులందరికీ డబుల్ బెడ్రూంలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండ్ నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు డబుల్ బెడ్రూంలు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని మరిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ సనత్‌కుమార్‌కు అందజేశారు. పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథరావు, రాష్ట్ర నాయకులు పానుగోటి రంగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు హరిగోపాల్, నాయకులు ప్రభాకర్, వేముల మధు, రమేశ్‌చంద్, గంన్న, సతీశ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పనులపై సామాజిక తనిఖీ



మాట్లాడుతున్న అదనపు డీఆర్‌డీవో దత్తారావు

భీమారం: గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసేందుకే సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నామని అదనపు డీఆర్‌డీవో దత్తారావు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా గ్రామాల్లో జరిగిన పనులపై బృందాలు తనిఖీ చేస్తాయని పేర్కొన్నారు. మండలంలో చేపట్టిన వివిధ పనుల్లో కొలతలు సరిగా చూడకపోవడం, రికార్డులు పరిశీలించలేదని, పర్యవేక్షణ కరువైందని తనిఖీలో వెల్లడైంది. చేసిన పనులకు ఎక్కువగా చెల్లింపులు అయినందున సిబ్బంది నుంచి రూ.99 వేలు రికవరీ చేశారు. సిబ్బందికి రూ.6 వేల జరిమానా విధించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి సురేష్, క్వాలిటీ కంట్రోల్ అధికారి చంద్రశేఖర్, జెడ్పీటీసీ తిరుమల, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో జీనత్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఏవోగా రాజేశ్వర్

నస్పూర్: కలెక్టరేట్ ఏవోగా పిన రాజేశ్వర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన కలెక్టరేట్ ఏవోగా బదిలీపై వచ్చారు.

పెండింగ్ డబ్బులు చెల్లించాలి



ధర్నా చేస్తున్న కార్మికులు

నస్పూర్: శ్రీరాంపూర్ డివిజన్‌లోని నర్సరీలలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్ డబ్బులు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మికులతో కలిసి జీఎం కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జీఎం సంజీవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. రీజియన్ అధ్యక్షురాలు వేల్పుల కుమారి, డివిజన్ అధ్యక్షుడు మహేందర్, ఫిట్ కార్యదర్శి కళ, ఫిట్ అధ్యక్షురాలు సరోజిని పాల్గొన్నారు.

భిక్షాటన చేసి కార్మికుల నిరసన

నెన్నెల/మంచిర్యాలరూరల్: పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. శుక్రవారం నెన్నెలలో కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. హాజీపూర్ మండలం ముల్కల్ల, దొనబండ గ్రామాల్లో కార్యదర్శులు ప్రైవేట్ కార్మికులతో పారిశుధ్య పనులు చేయిస్తుండగా జీపీ కార్మికులు వెళ్లి అడ్డుకున్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

మందమర్రిరూరల్: రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి సూచించారు. సర్కిల్ పరిధిలోని పలువురి రౌడీషీటర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి పేరు తెచ్చుకునేలా జీవించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కల్గిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. మందమర్రి, రామకృష్ణాపూర్, కాసిపేట, దేవాపూర్ ఎస్సైలు చంద్రకుమార్, అశోక్, గంగారాం, అంజనేయులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చిన పోలీసులు

బెల్లంపల్లి: మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్డుపై భారీ వర్షానికి ఏర్పడిన గుంతలను శుక్రవారం వన్‌టౌన్ పోలీసులు పూడ్చివేశారు. ఏఎస్సై ఆర్.తిరుపతి, ఆటో డ్రైవర్లు శ్రమదానం చేశారు. పాత జీఎం కార్యాలయం క్రాస్‌రోడ్ వద్ద ఇతర ప్రాంతాల్లో ఏర్పడిన గుంతల్లో కంకర, ఇసుక వేసి పూడ్చారు. ప్రజలు వారిని అభినందించారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



హాజీపూర్‌లో అవగాహన ర్యాలీ

బెల్లంపల్లి/భీమిని/తాండూర్/నస్పూర్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): జిల్లాలో తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి సెక్టార్ ఇంక్‌లైన్ బస్తీ–2 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సృజన మాట్లాడారు. తల్లి పాలను శిశువుకు పట్టించాలన్నారు. శిశువు ఆరోగ్యానికి ముర్రుపాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కౌన్సెలర్ మాటూరి మధు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లిలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిరా పాల్గొన్నారు. తాండూర్ మండలం బోయపల్లి, అచ్చులాపూర్‌లోని 1,2 అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు. సర్పంచ్ శంకరమ్మ, సూపర్‌వైజర్ మమత ఉన్నారు. నస్పూర్‌లోని కృష్ణాకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్న, హాజీపూర్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ జూపాక రాజేశ్వరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీలత పాల్గొన్నారు.

'బీజేపీతోనే అభివృద్ధి'



ఇంటింటా ప్రచారం చేస్తున్న రఘునాథ్

మంచిర్యాలటౌన్: బీజేపీతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. జిల్లా కేంద్రంలోని 11వ వార్డు సుభాష్ రోడ్డులో శుక్రవారం ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణానికి తలాపునే గోదావరి నది ఉన్న ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు విఫలం చెందారని అన్నారు. మున్సిపాలిటీలో సరైన డ్రెయినేజీలు, రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న మున్సిపల్ పాలకవర్గం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నాయకులు శ్రీనివాస్, శివ, రాము, శ్రీదేవి, మల్లేశ్, సతీశ్, భరత్, కిష్టయ్య, రాజమౌళి, ఆర్నకొండ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, లావణ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కడెం ఆయకట్టు అభివృద్ధి కమిటీ

జన్నారం: కడెం ఆయకట్టు జన్నారం మండల అభివృద్ధి కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా మిక్కిలినేని రాజశేఖర్, సలహాదారుగా శుభాష్‌రెడ్డి, కోకన్వీనర్లుగా మోహన్‌రెడ్డి, రాజేశ్వర్, గోలి చందు, ప్రభుదాస్, మామిడి విజయ్, అశోక్, వెంకటరాజం, నందునాయక్, ఫసీఉల్లా, విజయ్, లక్ష్మన్, గాబ్రేయల్, గోపాల్ నియమించారు.

వాహనదారుల నుంచి డబ్బు వసూళ్లు

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పులిమడుగు, గద్దెరాగిడి హైవేపై వాహనదారుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్న పలువురు యువతులను శుక్రవారం వారు నిలదీశారు. వారిని ప్రశ్నిస్తే రాజస్థాన్ నుంచి వచ్చామని యువతులు చెబుతున్న వీడియోను సోషల్‌మీడియాలో ఉంచారు. ఇదికాస్త పోలీసులకు చేరడంతో వారు వచ్చేలోగా యువతులు వెళ్లిపోయినట్లు సమాచారం.

ఎఫ్ఎల్ఎన్ శిక్షణ పరిశీలన

కాసిపేట: ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో వాసాల ప్రభాకర్ తెలిపారు. మండలంలోని లంబాడితండా (ఎస్) జెడ్పీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణను శుక్రవారం పరిశీలించారు.

ఆర్కేపీలో గడపగడపకూ బీజేపీ

రామకృష్ణాపూర్: పట్టణంలోని తిలక్‌నగర్ ఏరియాలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో గడపగడపకూ బీజేపీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ 9 ఏళ్ల బీజేపీ పాలనలో దేశంలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు.

సులభ పద్ధతిలో బోధన చేయాలి

కోటపల్లి: ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధన చేయాలని జిల్లా సమగ్రశిక్షా అభియాన్ సమన్వయకర్త చౌదరి అన్నారు. మండలంలోని పాఠశాలల్లో జరుగుతున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు.

గడప గడపకూ పీఎస్సార్

మంచిర్యాలటౌన్: 13వ వార్డు హమాలివాడలో గడప గడపకూ పీఎస్సార్ కార్యక్రమం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు సురేఖ శుక్రవారం ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో తీవ్ర నష్టం

జైపూర్: ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నియోజకవర్గ రైతుల పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని కాంగ్రెస్ పీసీసీ సభ్యుడు నూకల రమేశ్ తెలిపారు. జైపూర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. వరదలతో రైతులు నష్టపోతున్నా ఎమ్మెల్యే బాల్క సుమన్ పట్టించుకోవడం లేదన్నారు.

గడప గడపకూ కాంగ్రెస్

పాతమంచిర్యాల: నస్పూర్ మున్సిపాలిటీలోని సంగమల్లయ్యపల్లెలో బేడ బుడగ జంగాల కాలనీలో శుక్రవారం గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నీలకంఠేశ్వర్‌రావు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నస్పూర్: సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రవీందర్, ఉపాధ్యక్షులుగా చంద్రమోహన్, ప్రభాకర్, కార్యదర్శి వీరేశం, సహాయ కార్యదర్శులుగా రాంచందర్, వేణు, తిరుపతి, వేణు, చారి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సత్యం ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్‌అలీ, యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బాజీసైదా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమ్మయ్య, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

లక్ష్మీదేవి ఆలయానికి విరాళం

జన్నారం: మండలంలోని చింతగూడ శ్రీ లక్ష్మీదేవి ఆలయం వద్ద రేకుల షెడ్డు కోసం కరీంనగర్‌కు చెందిన జోగినపెల్లి రఘుపతిరావు, సాగే నరేందర్‌రావు రూ. 50 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశ్‌కు అందజేశారు. వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, ఆలయ కమిటీ సభ్యులు మల్లేశ్, కిషన్, రామారావు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌కి అనుమతులు ఇవ్వొద్దు

నస్పూర్: నస్పూర్ పీహెచ్‌సి ఎదురుగా సర్వే నంబర్ 42 ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్‌కి అధికారులు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జుమ్మిడి గోపాల్, టీజేఎస్ జిల్లా నాయకులు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డీటీ శ్రావణికి వినతిపత్రం అందజేశారు. ఎగ్జిబిషన్‌కి ఎలాంటి ఫైర్, సేఫ్టీ అనుమతి లేవన్నారు.

వార్డుల్లో హైపోక్లోరైడ్ ద్రావణాల పిచికారీ

చెన్నూర్: మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 1, 2 వార్డుల్లో బ్లీచింగ్, హైపోక్లోరైడ్ ద్రావణాలు పిచికారీ చేశారు. మున్సిపల్ కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ వార్డుల్లో కౌన్సిలర్లతోపాటు వైద్య సిబ్బందితో ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించామన్నారు. కౌన్సిలర్లు సతీశ్, శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

మందమర్రిరూరల్: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రికి చెందిన పలువురు శుక్రవారం టీడీపీలో చేరారు. పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సంజయ్‌కుమార్ వారికి కండువా కప్పారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

మందమర్రిరూరల్: పొన్నారం ఎమ్మార్పీఎస్ కమిటీని మండల ఇన్‌చార్జి సారంగం, సీనియర్ నాయకుడు నర్సయ్య ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా రాజారాం, అధ్యక్షుడిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా పోశం, ఉపాధ్యక్షులుగా వెంకటస్వామి, శ్రీనివాస్, కార్యదర్శిగా రాజు, నారాయణ, కోశాధికారిగా శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా సతీశ్, కార్యనిర్వాహక సభ్యులుగా బానేష్, రాజు, మల్లేశ్, దుర్గయ్య, రాజమల్లు, బానేష్ ఎన్నికయ్యారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలఅర్బన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, తిరుపతి డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో శుక్రవారం వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమగ్ర అభివృద్ధికి ఈనెల 8 నుంచి 10వరకు జీపు యాత్ర చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

బీసీలు చైతన్యవంతులు కావాలి

పాతమంచిర్యాల: బీసీలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్‌గా నియామకమైన నల్ల నాగేంద్రప్రసాద్‌ను నాయకులు సన్మానించారు.

ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి

కాసిపేట: తెలంగాణ ఉద్యమకారులకు పింఛన్ మంజూరు చేయాలని జేఏసీ కన్వీనర్ దుర్గం గోపాల్ డిమాండ్ చేశారు. సోమగూడెంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటుకు కొట్లాడి జైలుకెళ్లినా ఉద్యమకారుల పాత్రను గుర్తించి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

మండల సమావేశం వాయిదా

దండేపల్లి: మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగాల్సి ఉన్నా కోరం లేక వాయిదా వేశామని ఎంపీడీవో మల్లేశం ప్రకటించారు. అధికారులు హాజరైనప్పటికీ, సభ్యులు గైర్హాజరయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

భీమారం: మండలంలోని బూర్గుపల్లికి చెందిన పేదం లక్ష్మికి మంజూరైన రూ.19 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బుక్యా రాజ్‌కుమార్, సర్పంచ్ రమాదేవి శుక్రవారం అందజేశారు.

1వ వార్డులో వైద్యశిబిరం

మందమర్రిరూరల్: పట్టణంలోని 1వ వార్డు కేకే–ఓసీ సమీపంలో బీఆర్‌ఎస్ నాయకుడు అబ్బాస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 54 మందికి ఎంఎల్‌హెచ్‌పీ డైసీ వైద్య పరీక్షలు నిర్వహించారు. సీహెచ్‌వో గంగాధర్, ఏఎన్ఎం అనిత ఉన్నారు.

నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కోసం నిరసనలు

బెల్లంపల్లి: నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన కోసం పెద్దఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఓట్లకోసం వచ్చే బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలను నిరుద్యోగులు, యువత నిలదీయాలని పిలుపునిచ్చారు. వచ్చే 3 నెలలపాటు చేపట్టే నిరసన కార్యక్రమాల్లో నిరుద్యోగులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శులు కొప్పిరాల విజయ్, అంబిల విజయ్, నాయకులు శైలేందర్‌సింగ్, సంపత్, సాయిగౌడ్, విఘ్నేష్, వంశీ, శంకర్, హరీశ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

దండేపల్లి: చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్‌లో ఈ నెల 10లోగా అడ్మిషన్లు పొందాలని దండేపల్లి కోఆర్డినేటర్ లచ్చయ్య సూచించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాల ప్రచార గోడపోస్టర్‌ను శుక్రవారం స్థానిక జెడ్పీ పాఠశాలలో ఆవిష్కరించారు.

10న పద్మశాలీ సంక్షేమ సంఘం ఎన్నికలు

నస్పూర్: నస్పూర్ కాలనీలోని శివ మార్కండేయ ఆలయం ఆవరణలో ఈనెల 10న పట్టణ పద్మశాలీ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు పట్టణ అధ్యక్షుడు దేవసాని నాగరాజు తెలిపారు. నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గురువారం ఉదయం 10 గంటలకు పట్టణ నూతన కమిటీ, ఆలయ కమిటీ ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. పద్మశాలీలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కౌన్సిలర్ బండి పద్మ, నాగరాజు శివమార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షులు చిప్ప రాజాబాబు, నాయకులు బొడ్డయ్య, సదానందం, మధు, శంకర్, శంకరయ్య పాల్గొన్నారు.